చెరువులో మునిగి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - చింతలపూడి

పశువుల కోసం చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం మల్లాయగూడెంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చింతలపూడి మండలం మల్లయ్యగూడెం గ్రామానికి చెందిన కాటూరి వీరయ్య (63) పశువులు మేపుతుంటాడు. నీళ్ల కోసం కట్ట చెరువు వద్దకు తీసుకెళ్లాడు. చెరువులోకి దిగిన గేదెలు బయటికి రాకపోవడంతో చెరువులోకి దిగగా ప్రమాదవశాత్తూ నీట మునిగాడు. ఇది గమనించిన స్థానికులు స్థానిక ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది హుటాహుటీన రంగంలోకి దిగి గాలింపు చేపట్టగా వీరయ్య మృతదేహం దొరికింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రావికుంట పునరావాస కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్లు

బియ్యం సరుకులు లేవు..!

రావికుంట పునరావాస కాలనీలో రాపాకగొమ్మి గ్రామస్తుల అవస్థలు

భోజనాలు పెట్టకపోవడంతో బియ్యం, నిత్యావసరాలు ఇవ్వాలని వేడుకోలు

కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 5 వేల మంది పునరావాస కేంద్రాలకు తరలింపు

తమను ఆదుకోవాలంటూ 3,517 మంది పెదవాగు ప్రాజెక్టు బాధితుల వేడుకోలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పునరావాస కేంద్రాల్లో తాగునీరు అందక, నిత్యావసర వస్తువులు కందిపప్పు, వంటనూనె వంటి వాటితోపాటు ముఖ్యమైన బియ్యం సైతం ఇవ్వకపోవడంతో రాపాకగొమ్మికి చెందిన వరద బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గోదావరికి వరద ఉధృతి పెరగడంతో ఏలూరు జిల్లాలోని కుక్కునూరు మండలంలో 21, వేలేరుపాడు మండలంలో 36 మొత్తం 57 గ్రామాలపై ప్రభావం పడుతున్నట్లు నిర్ధారించి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వరద ఉధృతి పెరగడంతో కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన 250 కుటుంబాలను దాచారం, రావికుంట పునరావాస కాలనీకి, సమీప గుట్టపైకి లచ్చిగూడెం గ్రామానికి చెందిన 140 కుటుంబాలను, కౌండిన్యముక్తి గ్రామం నుంచి 38 కుటుంబాలను మర్రిపాడు పునరావాస కేంద్రానికి తరలించారు. వేలేరుపాడు మండలంలో రేపాకగొమ్మికి చెందిన 393 కుటుంబాలను, వేలేరుపాడు గ్రామం నుంచి 15 కుటుంబాలను రావికుంట పునరావాస కాలనీకి తరలించారు. రావికుంట పునరావాస కాలనీలో రాపాకగొమ్మి గ్రామస్తులు నానావస్థలు పడుతున్నట్లు చెబుతున్నారు. వీధిలైట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రాత్రిపూట పాములు వస్తుండటంతో అంతా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాపాకగొమ్మి నుంచి వచ్చిన ప్రజలకు తాగునీరు సైతం సరిగా అందడం లేదని అంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో ఒక్క బోరు మాత్రమే ఉండటంతో తాగునీరు సరిగా అందడం లేదంటున్నారు. ట్యాంకర్లతో పంపించే నీరు చాలకపోవడంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్ల సమస్య సైతం తీవ్రంగా వేధిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. రావికుంట పునరావాస కాలనీ కుక్కునూరు మండల పరిధిలో ఉంది. ఇక్కడకు వేలేరుపాడు మండలానికి చెందిన రాపాకగొమ్మి, ఇతర గ్రామాల ప్రజలను తరలించారు. వేరే మండలానికి చెందడంతో కుక్కునూరు మండల అధికారులు తమను సరిగ్గా పట్టించుకోవడం లేదని, భోజనం కూడా అందించడం లేదని అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామస్తులు కొండపైకి వెళ్లడానికి నిర్ణయించుకున్నారు. వరద నిలకడగా ఉండటంతో వేచిచూస్తున్నారు. ఆ గ్రామస్తులకు వంకాయలు, బంగాళాదుంపలు, పచ్చిమిర్చి, టమోటా, ఉల్లిపాయలు, దోసకాయ వంటి కూరగాయలు కొద్దికొద్దిగా సంచిలో పెట్టి అందించారు. అయితే దీనిలో 70 శాతానికిపైగా కూరగాయలు కుళ్లిపోయి ఉండటంతో అక్కడి బాధితులకు ఏమాత్రం ఉపయోగపడని పరిస్థితి ఉంది. ఇప్పటి వరకూ తమకు టార్పలిన్లు అందించలేదని రుద్రంకోట గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ పునరావాస కేంద్రాలకు తరలించిన వారి సంఖ్య ఐదువేల వరకూ ఉంది. ఇంకా వరద ఉధృతి పెరిగి పునరావాస కేంద్రాలకు పెద్దఎత్తున జనం తరలివెళ్తే సదుపాయాల కల్పనపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పునరావాస కేంద్రాల్లో రోడ్లు దారుణంగా తయారవ్వడంతో బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

తగ్గుముఖం పట్టిన గోదావరి వరద

గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. మంగళవారం భద్రాచలం వద్ద 51 అడుగులకు చేరిన నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 45 అడుగులకు తగ్గింది. దీంతో రోడ్లపైకి చేరిన వరద నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. మళ్లీ గోదావరి పెరిగే అవకాశం ఉండటంతో ప్రస్తుతం పునరావాస కేంద్రాలకు చేరినవారు కొద్దిరోజులు ఆగివెళ్లాలని నిర్ణయించుకున్నారు. బాధితులకు నిత్యావసర వస్తువులు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి రానుంది. వరదలకు ఇప్పట్లో వ్యవసాయ పనులు ఉండే పరిస్థితి లేదు. దీంతో చిల్లిగవ్వ ఆదాయం ఉండదు. ప్రభుత్వమే వరద బాధితులను ఆదుకోవాల్సి ఉంది.

పెదవాగు ప్రాజెక్టు బాధితులు మూడు వేలకుపైనే

వరదలకు తెలంగాణ రాష్ట్రంలోని అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు గండిపడటంతో వేలేరుపాడు మండలంలోని 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఇళ్లు, సామాన్లు సైతం కొట్టుకుపోయాయి. పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. మేడిపల్లి, రామవరం, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్మి పంచాయతీల పరిధిలోని 12 గ్రామాల్లోని 968 కుబుంబాలకు చెందిన 3,517 మంది నిరాశ్రయులుగా మారారు. అధికారుల అంచనా ప్రకారం రూ.187 కోట్లు నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టం పెద్దఎత్తున ఉంటుందని అక్కడ పరిస్థితులు చెబుతున్నాయి. వీరిని తక్షణం ఆదుకోవాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వీధి దీపాలు.. మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు

ఎస్‌కె.బాజీ, రాపాకగొమ్మి, దాచారం కాలనీ పునరావాస కేంద్రం

రాపాకగొమ్మికి చెందిన మమ్మల్ని దాచారం, రావికుంట పునరావాస కాలనీలో పెట్టారు. వీధిదీపాలు సరిగ్గా లేకపోవడంతో రాత్రిపూట పాములు వస్తుండటంతో బయటకు అడుగు పెట్టాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకుండాపోయింది. బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసర వస్తువులు ఇప్పటి వరకూ అందించలేదు. ప్రభుత్వం అందించే భోజనం మా వద్దకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నాం.

ప్రతియేటా ఈ బాధలు భరించలేకపోతున్నాం

కెంపుల వెంకటేశ్వరరావు, రాపాక గొమ్మి

ఏడాదిలో రెండు, మూడు నెలలపాటు వరద బాధలు తట్టుకోలేకపోతున్నాం. పునరావాస ప్యాకేజీ ఇచ్చి, ఇళ్లు చూపిస్తే వెళ్లిపోతాం. సామాన్లు తెచ్చుకోవడానికి తిరిగి తరలించడానికి ప్రతియేటా రూ.మూడు వేలకుపైగా ఖర్చవుతోంది. పునరావాస కేంద్రంలో సరైన సదుపాయాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నాం. ఈ బాధలు ఎన్నాళ్లు భరించాలో తెలియడం లేదు.

జెసిగా ధాత్రిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పి.ధాత్రిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన ఆమెకు ఇంఛార్జి డిఆర్ఒ ఎం.ముక్కంటి, ఏలూరు, నూజివీడు ఆర్‌డిఒలు ఎన్ఎస్‌కె.ఖాజావలి, వై.భవానిశంకరి, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతాభివృద్ధి, సంక్షేమ పథకాలు, జిల్లాలో కొనసాగుతున్న కార్యక్రమాలు కొనసాగించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జెసిగా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డికి జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, ఏలూరు తహశీల్దార్ మురార్జీ, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జెసి

జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.ధాత్రిరెడ్డి అనంతరం ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. విధుల్లో చేరిన ధాత్రిరెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

తొలుత ఐపిఎస్.. ఆపై ఐఎఎస్

పాడేరు సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న ధాత్రిరెడ్డి ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. తెలంగాణ లోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామానికి చెందిన ధాత్రిరెడ్డి 2019లో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. ఐపిఎస్ శిక్షణా సమయంలోనే మళ్లీ సివిల్స్ రాసి జాతీయస్థాయిలో 46వ ర్యాంక్ సాధించారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెసి ధాత్రిరెడ్డి

వైద్య వృత్తికి వన్నెతెచ్చేలా సేవలందించాలి

తరచూ విద్య, వైద్యాలయాలు తనిఖీ చేస్తా

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

సమాజంలో వైద్యవత్తికి ఉన్న గౌరవానికి మరింత వన్నె తెచ్చేలా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. జిల్లాలో పారిశుధ్యం, వైద్యం, విద్య తదితర అంశాలపై మండలస్థాయి అధికారులతో ఆమె బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తిని రక్షించేది వైద్యుడని, అటువంటి వైద్యుడిని ప్రతిఒక్కరూ దేవునిగా కొలుస్తారన్నారు. అటువంటి వృత్తిలో ఉన్న వైద్య సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా కృషి చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది అంతా తప్పనిసరిగా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నిర్దేశిత సమయం వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది హాజరు నూరు శాతం ఉండాలన్నారు. ఆసుపత్రి పరిధిలో గర్భిణులు, పిల్లలకు వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత తదితర ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వాసుపత్రి వైద్యులపై ఉందన్నారు. నూరుశాతం పిల్లలకు వ్యాక్సినేషన్ పూర్తి చేయాల్సి ఉండగా లక్ష్యసాధనలో వెనుకబడిన బంగినపల్లితోట, రమణక్కపేట, ధర్మాజీగూడెం వైద్యాధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదల్లో చిక్కుకున్న కుక్కునూరు, వేలేరుపాడుల్లోని ప్రజలకు వైద్య సిబ్బంది ఉత్తమ సేవలందిస్తున్నారన్నారు. జిల్లాలోని మిగిలిన వైద్య సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలో మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు వ్యాపించకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వైద్య సేవల్లో లోపం కారణంగా మాతాశిశుమరణాలు సంభవిస్తే సంబంధిత సిబ్బందిపై తీవ్రమైన చర్యలుంటాయని కలెక్టర్ హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలస్థాయి మెరుగుపడాలి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల స్థాయి మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరచడంలో ఎంఇఒల పాత్ర ప్రధానమైందన్నారు. పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల విద్యా ప్రమాణాలస్థాయి పరిశీలించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా ఎంఇఒలు ఉపాధ్యాయలను పర్యవేక్షిస్తే విద్యా ప్రమాణాలస్థాయి పెరగడం పెద్ద కష్టం కాదన్నారు. ఈ దిశగా కృషి చేసే ఎంఇఒలకు ర్యాంకులు కేటాయించి, ప్రతిభ కనబరిచిన ఎంఇఒలను అభినందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కానుక కిట్లు విద్యార్థులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిచెన్ గార్డెన్స్‌లో కాయగూరల మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కిచెన్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వర్షాకాలం కారణంగా సరుకులు పాడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బడిఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని, నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్‌తో జిల్లాలో డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

సంపూర్ణ పారిశుధ్య పరిస్థితులు ఉండాలి

ప్రస్తుత వర్షాకాలం సందర్భంగా జిల్లాలో అపారిశుధ్య పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో డ్రెయిన్లలో మురుగు నీరు నిల్వ లేకుండా శుభ్రం చేయించడం, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని అన్నారు. దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయించాలన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరందించేలా వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, తాగునీటిని క్లోరినేషన్ చేయించాలని అన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ శర్మిష్ఠ, డిఇఒ అబ్రహం, డిపిఒ శ్రీనివాస్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

గోదావరి వరద తగ్గుముఖం

రహదారులను వీడని ముంపు

ప్రజాశక్తి - కుక్కునూరు

వారం రోజులుగా క్రమేపీ పెరుగుతూ వచ్చిన గోదావరి వరద బుధవారం తగ్గుముఖం పట్టింది. భద్రాచలంలో గోదావరి 52 అడుగులకు చేరడంతో జారీ చేసిన రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. భద్రాచలంలో గోదావరి నీటిమట్టం 46 అడుగులకు తగ్గినా ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటం, ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని దిగువకు వదులుతుండటంతో మళ్లీ గోదావరి వరద పెరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ముంపు మండలాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే వారం రోజులుగా దాచారం-కుక్కునూరు మధ్య గుండేటి వాగుపై ఉన్న కాజ్‌వే, ముత్యాలంపాడు-వింజరం మధ్య పాలవాగుపై ఉన్న కాజ్‌వే వరద ముంపునకు గురవడంతో 19 గ్రామాలకు రాకపోకలు ఇంకా పునరుద్ధరణ కాలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, రైతులు, రోగులు మండల కేంద్రానికి రావాలంటే చుట్టూ 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని వాపోతున్నారు. గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో ఐదు రోజులుగా ముంపులోనే ఉన్న వేలేరు, సీతారామనగరం, వెంకటాపురం, వెంకటాపురం ఎస్‌సి కాలనీ ప్రధాన రహదారి ముంపు నుండి బయటపడటంతో రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయి.

ముత్యాలంపాడు-వింజరం మధ్య రహదారిపై వరద నీరు

జల దిగ్బంధంలోనే.. లంక గ్రామాలు..

తగ్గని గోదావరి వరద ఉధృతి - ఇళ్ల చుట్టూ నీరు

ఆందోళనలో లంకగ్రామాల ప్రజలు

ముంపులోనే పుష్కర ఘాట్లు

పెదమల్లం మాచేనమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వరద నీరు

ప్రజాశక్తి - ఆచంట

ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి ఉధృతి మరింత పెరగడంతో లంకగ్రామాలు జలదిగ్బంధంలో కొనసాగుతున్నాయి. భద్రాచలం వద్ద నీటిమట్టం నిలకడగా ఉండటంతో ధవళేశ్వరంలో నీటి విడుదల సుమారు 17 లక్షల క్యూసెక్కులకు చేరడంతో వరద ఉధృతి మరింత పెరిగింది. దీంతో అయోధ్యలంక, పుచ్చలంక, భీమలాపురం, శివారు కాపులపాలెంలో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. అయోధ్యలంక శివారు మర్రిమూల నుంచి పంచాయతీ కార్యాలయానికి వెళ్లే రహదారిపై సుమారు మూడు అడుగుల నీరు చేరింది. కొబ్బరి తోటలను ఆనుకొని పల్లపు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను సైతం వరద నీరు చుట్టుముట్టింది. ప్రధాన వీధిలోకి నీరు చేరుతోంది. పుచ్చలంకలో గోదావరి నదిని ఆనుకొని ఉన్న ఇళ్ల చుట్టూ వరద నీరు చేరింది. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు బయటికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. గ్రామాల్లోకి నీరు చేరడంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. స్పెషలాఫీసర్ పిచ్చయ్య, తహశీల్దార్ ఐపి శెట్టి, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్, ఎస్ఐ రాజకుమార్ వరద పరిస్థితిని సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. లంక గ్రామాల్లో రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో పనిచేస్తున్న మొత్తం విఆర్ఒలను లంక గ్రామాల్లో నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు స్పెషలాఫీసర్ పిచ్చయ్య తెలిపారు. వరద ఉధృతి క్రమేపీ పెరగడంతో గోదావరి ఆనుకుని ఉన్న భీమలాపురం శివారు గ్రామాల్లోకి వరద నీరు ప్రవాహం మరింత పెరిగింది. ఇళ్లను చుట్టుముట్టి ప్రధాన వీధుల్లోకి నీరు చేరుతోంది. ప్రధాన రహదారిపై వేగంగా నీరు ప్రవహించడంతో వాహన దారులు, బాటసారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లంక గ్రామాల్లో వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, భీమలాపురం గ్రామాల్లో కూడా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. కొబ్బరి తోటల్లోకి సైతం మీరు చేరడంతో పొలాల్లో నీటిమట్టం సుమారు 6 అడుగులకు చేరింది.

నరసాపురం : నీటమునిగిన శ్మశానవాటిక

ముంపులోనే పుష్కర్ ఘాట్లు..

తీరం వెంబడి ఉన్న కోడేరు, పెద్దమల్లం, కరుగోరుమిల్లి, భీమలాపురం పుష్కర ఘాట్లు వరద నీటిలోనే మునిగి ఉన్నాయి. పెదమల్లంలోని పర్యాటక కేంద్రం, మాచేనమ్మ ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన వరద నీరు ఆలయ ప్రధాన గోడలను సైతం తాకింది. మరో అడుగు నీటిమట్టం పెరిగితే ఆలయం లోపలికి నీరు చేరుతుందని అధికారులు అంచనా వేశారు. మరో పక్క లంక భూముల్లోకి పూర్తిగా నీరు చేరడంతో పశువులకు పశు గ్రాస కొరత ఏర్పడింది.

యలమంచిలి : ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న నీటి ప్రవాహంతో బుధవారం గోదావరి వరద మరింత అధికమవ్వడంతో మండలంలోని కనకాయలంక, పెద్దలంక, బాడవ, దొడ్డిపట్ల పల్లిపాలెం, లక్ష్మీపాలెం, అబ్బిరాజుపాలెం, యలమంచిలి లంక, గంగడుపాలెం తదితర గ్రామాలను గోదావరి వరద చుట్టుముట్టింది. భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గితే ఇక్కడ అదే స్థాయిలో వరద పెరుగుతున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధానంగా కనకాయ లంక కాజ్‌వేపై 12 అడుగుల మేర వరద నీరు చేయడంతో కన కాయలంక గ్రామంలోకి నీరు చేరింది. దీంతో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలు లేకుండా పోయింది. దీంతో అధికారులు ఆ గ్రామస్తులు ప్రయాణించడానికి పడవలను ఏర్పాటు చేశారు. గోదావరి వరద బుధవారం మరింత పెరగడంతో తహశీల్దార్ సిహెచ్ విజయశ్రీ కనకాయలంక, పెదలంక తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నరసాపురం : కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నరసాపురం గోదావరిలో నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 14 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పట్టణ శివారు పొన్నపల్లి శ్మశానవాటిక పూర్తిగా మునిగిపోయింది. నరసాపురంలోని స్నాన ఘట్టాలు అమరేశ్వర ఘాట్, పంటి రేవు, బాపు ఘాట్, కొండలమ్మ రేవు, వలంధర రేవు, రాజులలంక రేవు పూర్తిగా నీటి మునిగాయి. ఇప్పటికే మాధవాయిపాలెం ఫెర్రీ రాకపోకలను ఇప్పటికే అధికారులు నిలిపివేశారు.

ముంపు బాధితులను ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి - నిడమర్రు

వరద బాధితులతో మాట్లాడుతున్న నేతలు

భువనపల్లిలోని జగనన్న కాలనీలో వరద బాధితులను ఆదుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బృందం నీట మునిగిన కాలనీని సందర్శించి బాధితులను పరామర్శించారు. కాలనీ చుట్టుపక్కల ఉన్న పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 90 శాతం వరి నాట్లు వేశామని, ఈ దశలో పొలాలు నీట మునగడంతో నష్టాల పాలవుతున్నామని వాపోయారు. తక్షణం అధికారులు పర్యటించేలా చూసి పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై రమణరావు మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం పంట నష్టపరిహారం అంచనా వేసి పేద, కౌలురైతులను ఆదుకోవాలని కోరారు. వరద ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, లావేటి సోంబాబు, కంచం వరప్రసాద్, లావేటి చంద్రరావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా నిరోధానికి టాస్క్‌ఫోర్స్

ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఇసుక రవాణాలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ పాలసీకి విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారికోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ టీమ్ రూపొందించామని, ఆ టీమ్ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మంగళవారం లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి ఇసుకను స్వాధీనం చేసుకుందామని, అదే స్టేషన్ పరిధిలో మరో కేసులో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని తెలిపారు. కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు లారీలు ఒక జెసిబిని స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసామని, 60 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పెదపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడివ్యర్థాలను తరలిస్తున్న నాలుగు లారీలను స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఆయన తెలిపారు. ఎవరైనా ఇసుక ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నా, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రజలు ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు చేయడానికి కంట్రోల్ రూమ్ నెంబర్ 8332959175 నెంబర్‌కుగాని, వాట్సాప్ నెంబర్ 9550351100కుగాని సమాచారం ఇవ్వాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

వరద బాధితులకు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు

జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కె.అద్దయ్య

ప్రజాశక్తి - ఏలూరు/వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలోని తూర్పుమెట్ట గ్రామాన్ని జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కె.అద్దయ్య బుధవారం సందర్శించారు. బాధితులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా బాధితులకు నిత్యావసర సరుకులు బియ్యం, కూరగాయలు, పాలు, కొవ్వొత్తులు, వాటర్ ప్యాకెట్లు, మస్కిటోకాయిల్స్, బిస్కట్లు అందించారు. ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ నుంచి వచ్చిన వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన భద్రాచలం వద్ద 48 అడుగుల నీరు చేరగా తూర్పుమెట్ట గ్రామానికి వెళ్లే మార్గం నీట మునగడంతో సహాయ పునరావాస చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వేలేరుపాడు మండలంలో 36 గ్రామాలు వరద ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి సహాయ చర్యలు నిర్వహిస్తున్నా మన్నారు. కోయిదా, కటుకురు, నార్లవరం, రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము పంచాయతీల్లోని వరద ప్రభావిత కుటుంబాల కోసం నాలుగు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శివకాశీపురంలో ఉన్న పునరావాస కేంద్రానికి వేలేరుపాడు గ్రామం నుంచి 27 కుటుంబాలను, నెమలిపేటలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి రేపాకగొమ్ము నుంచి 270 కుటుంబాలను తరలించినట్లు తెలిపారు. సహాయ చర్యలకోసం ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్,ఫైర్ డిపార్ట్‌మెంట్ బృదాలను అందులో ఉంచినట్లు చెప్పారు.

జీలుగుమిల్లి : విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నేతలు

వేలేరుపాడు : మండలంలోని తూర్పు మెట్ట, అల్లూరి నగర్, కమ్మరిగూడెంలోని వరద బాధితులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు టార్పాలిన్లు, కిచెన్ సెట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలైన తూర్పుమెట్ట, అల్లూరినగర్, కమ్మరిగూడెంలోని 160 కుటుంబాలకు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో టార్పాలిన్లు, కిచెన్ సెట్లు, దుప్పట్లను పంపిణీ చేశామని తెలిపారు.

జీలుగుమిల్లి : పెదవాగు ప్రాజెక్ట్ ముంపునకు గురైన వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. వరద బాధితుల సహాయార్థం, వారికి నిత్యావసర వస్తువులు, కనీస అవసరాలు తీర్చడం కోసం కొంత నగదు సేకరించినట్లు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా విరాళాలు ఇవ్వాలంటే స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్.కొండలరావు, గంగరాజు, మంగరాజు, రాముడు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ

పెదవాగు ప్రాజెక్ట్ ముంపునకు గురైన వేలేరుపాడు మండలంలోని మేడిపల్లి, అల్లూరి నగర్ గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఆయా గ్రామల్లోని 150 కుటుంబాల వరకు జీలుగుమిల్లిలోని పలువురు జర్నలిస్టులు బుధవారం వారికి ఆహార పొట్లాలు పంపిణీ చేసినట్లు జర్నలిస్టు సభ్యులు తెలిపారు.

కొయ్యలగూడెం :వేలేరుపాడు, కుక్కునూరు నిర్వాసితులు ముంపు ప్రాంతాల వారికి సహాయ సహకారాల కోసం వరద బాధితుల సహాయ నిధి వసూలు కార్యక్రమం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రూ.ఐదు వేల నగదు, రెండు బస్తాల ఆనపకాయలు, రెండు బస్తాల దోసకాయలు, పది కేజీల ఉల్లిపాయలు, పది కేజీల దొండ కాయలు, పది కేజీల బెండకాయలు, పది కేజీల బంగాళా దుంపలు, పది కేజీల మిర్చి, తదితర కూరగాయలు, పాత బట్టలు మూడు బస్తాలు వచ్చాయన్నారు. ఆకుల దుర్గారావు, ఎస్ఎస్.శివకుమార్, కె.సీతా రాములు, గోపీ, సిహెచ్.సత్యనారాయణ, పిల్లా తమ్మారావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - పోలవరం

ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పోలవరం మండల కేంద్రంలో స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అమలు చేయనున్న నేపథ్యంలో అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్‌పి సూచించినట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో కుక్కునూరులో వింజరం, ఇబ్రహీంపేటలో ఇసుక ర్యాంపులు ఏర్పాటు జరగనున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌లపై కఠిన చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై సైతం చర్యలు తీసుకుం టామని చెప్పారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కళాశాల రోడ్డులో ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని బ్యాంకు ఖాతాల వివరాలు తెలిపిన పక్షంలో అరగంటలోపు 1930 కాల్ సెంటర్‌కి ఫిర్యాదు చేసి సంబంధిత బ్యాంకుకు ఫిర్యాదు చేస్తే ఎకౌంట్లు బ్లాక్ చేస్తారని, తద్వారా సొమ్ములు కోల్పోయే అవకాశాలు ఉండవని తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ప్రజలు ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి రవిచంద్ర సూచించారు. డిఎస్‌పి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడితే వెంటనే 1930కి ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. సిఐ రాజేష్, ఎస్ఐ జ్యోతిబసు పాల్గొన్నారు.

నా కుమారుని హత్య కేసులో నిందితులను శిక్షించాలి

ఓ తల్లి ఆవేదన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

నా కుమారుని హత్య కేసులో నిందితులను కఠిణంగా శిక్షించి న్యాయం చేయాలని మండలంలోని శ్రీనివాసపురానికి చెందిన ముప్పిడి ఏసు మరియమ్మ కోరింది. జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో దళిత బాధితులతో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరియమ్మ మాట్లాడుతూ 2021 ఆగస్టు ఎనిమిదో తేదీన తన కుమారుడు ముప్పిడి రాజును పోల్నాటి రామకృష్ణ అతని అనుచరులు హత్య చేశారన్నారు. మృతిపై సమగ్రమైన దర్యాప్తు చేపట్టి నిందితులను శిక్షించాలని జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో తన భర్త ఫిర్యాదు చేసి మూడేళ్లవుతుందన్నారు. వైసిపి మంత్రి, ఎంఎల్ఎ, జెడ్‌పిటిసి సభ్యులు కేసులు మాఫీ చేసి ఇప్పటికీ దర్యాప్తు చేయలేదని, పోస్టుమార్టం రిపోర్ట్ కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వం హయాంలో కేసును రీ ఓపెన్ చేసి నిందితులను శిక్షించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉండగా దళితుల పై అనేక హత్యలు జరిగాయన్నారు. అయినా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇప్పుడు అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం కేసులను రీ ఓపెన్ చేయించాలన్నారు. నిందితులను శిక్షించాలని కోరారు.

మంత్రి సంధ్యను కలిసిన సుబ్బారావు

ద్వారకాతిరుమల :రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ గిరిజన శాఖా మంత్రి సంధ్యను అమరావతి సచివాలయంలో టిడిపి ద్వారకాతిరుమల మండల నాయకులు కొత్తపల్లి సుబ్బారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్వరస్వామి వారి దుశ్శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు.

వృద్ధాశ్రమానికి స్నేహజ్యోతి సంస్థ ఆర్థికసాయం

జంగారెడ్డిగూడెం టౌన్ :జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త కొల్లేపర ఆనంద్ సారథ్యంలో 1994లో తనతో పాటు విద్య అభ్యసించిన స్నేహితులతో స్నేహజ్యోతి సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం జయవరపు శేఖర్ వ్యవస్థాపకునిగా నిర్వహిస్తున్న శ్రీసీతామహాలక్ష్మి వృద్ధాశ్రమానికి స్నేహజ్యోతి నుంచి స్నేహితులు సమకూర్చిన రూ.13 వేలను, తన తల్లి కొల్లేపర ధనలక్ష్మి జ్ఞాపకార్థం వ్యక్తిగత వితరణగా గొడుగులు, వస్త్రాలు, దుప్పట్లు వృద్ధులకు అందిం చారు. ఈ సందర్భంగా కొల్లేపర శ్రీఆనంద్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు సీతామహాలక్ష్మీ ఆశ్రమంలోని వృద్ధులు వర్షపు నీటితో పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని తమ స్నేహితులకు సమా చారం అందించి స్నేహ జ్యోతి ద్వారా రూ.13 వేలు అందించామని తెలిపారు. సామాజికవేత్త కెఎల్ఎన్.ధనకుమార్ మాట్లాడారు.

మండవల్లిలో గుర్రం జాషువా వర్ధంతి

ప్రజాశక్తి - మండవల్లి

కుల వివక్షపై తిరుగుబాటు చేయడంతో పాటు సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి తొలి తెలుగు దళిత మహాకవి పద్మభూషణ్ గుర్రం జాషువా అని పలువురు తెలిపారు. మహాకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి కార్యక్రమాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ఎల్ఎస్.భాస్కరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కొరపాటి శాంతరాజు, ఉపాధ్యక్షులు పాగోళ్ల అభిష, కార్యదర్శి రవి, ముఖ్య సలహాదారు గోరింక గాంధీ, గౌరవ అధ్యక్షులు చావత్తిన విజయ్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి

కొయ్యలగూడెం :కొయ్యలగూడెం మండల కేంద్రంలో అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పిడబ్ల్యూడి కార్యాలయంలో కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడబ్ల్యూడి ఎఇ సిహెచ్.భాస్కరరావు మాట్లాడారు.

డయేరియాపై అవగాహనా సదస్సు

ముదినేపల్లి :డయేరియాపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీ అన్నారు. మండలంలోని పెయ్యేరు కాలనీలో బుధవారం స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే డయేరియాను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని వేల్పుచర్ల గ్రామానికి సమీపంలో పడమర మాలపల్లి అంగన్వాడీ కేంద్రానికి టిడిపి నాయకులు గరికిముక్కు నాని సీలింగ్ ఫ్యాన్ అందించారు. ఫ్యాన్ లేక చిన్నారులు అవస్థలు పడుతున్నారని అంగన్వాడీ సిబ్బంది అడగగా ఆయన స్పందించి బుధవారం అందించారు. ప్రహరీ గోడ అడగగా ప్రభుత్వం ద్వారా కట్టిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గరికిముక్కు లక్ష్మణ, దేవేంద్ర, రాజు, రాము, నవీన్ పాల్గొన్నారు.

'దేవరకొండ పోలీస్ స్టేషన్' విజయానికి సహకరించాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

సినిమా షూటింగ్‌లకు ఎంతో అనుకూలం జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాలని డైరెక్టర్ బి.ప్రసాద్‌రాజు తెలిపారు. హీరో సుమన్ ప్రధాన పాత్రలో నిర్మాణం జరుపుకున్న దేవరకొండ పోలీస్ స్టేషన్ చిత్రం త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో బుధవారం అంబికా హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మహిళల కిడ్నాప్, రియల్ ఎస్టేట్ మోసాల గురించి ఈ చిత్రంలో వాస్తవ పరిస్థితులను తెలియజేశామన్నారు.

అన్నే భవనంలో కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతి

ప్రజాశక్తి - ఏలూరు

స్వాతంత్య్ర సమరంలోనూ, తర్వాత కూడా ధీరవనిత కెప్టెన్ లక్ష్మీసెహగల్ వీరోచిత పోరాట పటిమ కనబరిచారని ఐద్వా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అన్నారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఎంఎస్ఎస్.లక్ష్మి అధ్యక్షతన లక్ష్మి సెహగల్ 12వ వర్ధంతి సభ అన్నే భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెప్టెన్ లక్ష్మీ సెహగల్ చిత్రపటానికి హిమబిందు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.సిద్ధార్థరావు, కె.జనని, వెంకట రత్నం, బులా, హేమని, విజయ్ కుమార్, రాజ్ కుమార్, పుష్ప, సంజన పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం ముదినేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 20 ఏళ్ల గా పని చేస్తున్న కార్మికులను కొత్త ప్రభుత్వం తొలగిస్తుందన్నారు. వెంటనే కార్మికుల తొలగింపు నిలుపుదల చేయాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వ బీమా, గుర్తింపు కార్డులు, ఏడాదికి రెండు జతల దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - చింతలపూడి

వర్షాకాలంలో ఎక్కువగా టైఫాయిడ్, డెంగీ కేసులు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని రాఘవాపురం పిహెచ్‌సి వైద్యులు కిరణ్ చైతన్య అన్నారు. మండలంలోని రాఘవాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగీ మాసోత్సవాల్లో భాగంగా డెంగీ అవార్నెస్ క్యాంపెయిన్ బుధవారం నిర్వహించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

కైకరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు పలు క్రీడలను నిర్వహించారు. సర్పంచి సంగారు గోపీ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ సరఫరా చేసిన పుస్తకాలు, విద్యా సామగ్రి, కిట్లు అందించారు.

ఘనంగా వెంకట రమణయ్య జయంతి వేడుక

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి, గురజ శాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయాల పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. రెండు గ్రంథాలయాల్లో ఆయా గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి, రూన్నీలు వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బడ్జెట్‌తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదల

ఎంపీ పుట్టా మహేష్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

కేంద్ర బడ్జెట్‌తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకి బడ్జెట్‌లో అధిక కేటాయింపులు చేశారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌లో సానుకూల సాంకేతాలు ఉన్నాయని, రైతులు కలలు కంటున్న పోలవరం పూర్తి కావడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని చెప్పారు.

'ఆంజనేయులు మృతి తీరని లోటు'

ప్రజాశక్తి - ఉంగుటూరు

అనేక సమాజ సేవా కార్యక్రమాలు చేసి వందలాది మంది మదిలో సుస్థిర స్థానం సంపాదించుకున్న బాదంపూడి ఆంజనేయులు (65) మృతి తీరని లోటని టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. చేబ్రోలు రైల్వే అండర్ పాస్‌లో సొంత నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, మానవత సంస్థకు శవ ఫ్రీజర్‌ను అందించిన ఆంజనేయులు బుధవారం తెల్లవారుజామున ఛాతి నొప్పి రావడంతో ఏలూరులోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందారు. మృత దేహాన్ని చేబ్రోలు ఆయన నివాసానికి తీసుకొచ్చారు. మృతదేహానికి గన్ని వీరాంజనేయులు సందర్శించి టిడిపి జెండా కప్పి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి బాధాకరమని నారాయణపురం, చేబ్రోలు సర్పంచులు అలకందం, లక్ష్మీసునీతలు అన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

నూజివీడు టౌన్ :నూజివీడులోని రామకృష్ణ సేవా సమితిలో ఉన్న నిరుపేద పిల్లలకు ఎ.శశికుమార్ (ఎన్.ఐ.ఐ. ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, నిజామాబాద్) సౌజన్యంతో లయన్స్ క్లబ్, మానవత ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ సేవా సమితిలోని నిరు పేద పిల్లలకు రూ.పది వేలతో స్కూల్ బ్యాగ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కౌలు కార్డులు అందజేత

ప్రజాశక్తి - మండవల్లి

కౌలు రైతులు పంట రుణాలను పొందేందుకు ధ్యాన్యాన్ని అమ్ముకునేందుకు కౌలు కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని మండవల్లి మండల వ్యవసాయ సహాయ సంచాలకులు జి.వెంకటమణి తెలిపారు. కానుకొల్లులోని రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కౌలు రైతులు కార్డులను పొంది ఉండాలన్నారు.

ముదినేపల్లి : మండలంలోని ఊటుకూరు, వడాలి, వాడవల్లి గ్రామాల్లో మండవల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు జి.వెంకటమణి, మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ పర్యటించి కౌలు కార్డులను రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

ద్వారకాతిరుమల :విద్యార్థులకు సెల్‌ఫోన్‌కు, ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని ద్వారకాతిరుమలలోని అయాం హైస్కూల్ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ చెప్పారు. బుధవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

నేరాలు - ఘోరాలు

వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

టి.నరసాపురం : వివాహిత పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపురం గ్రామానికి చెందిన చెరుకూరి స్వాతి బొర్రంపాలెంలో జూలారి కరుణకు చెందిన షాపును ఒక సంవత్సరానికి లీజుకు తీసుకుంది. స్వాతి టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె టీ స్టాల్‌లో ఉండగా కరుణ వచ్చి స్వాతి ఒంటిపై చేతులు వేసి అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఈ విషయాన్ని గ్రామ పెద్దలతో చెప్పడంతో వారు మందలించారు. అయినప్పటికి మళ్లీ రెండో సారి ఆమెను షట్టర్‌లోకి లాగి తన కోరిక తీర్చమని బలవంతం చేశాడని, ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించడంతో బాధితురాలు స్వాతి ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

మండవల్లి :ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారి పడి గుర్తు తెలిని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండవల్లి రైల్వేస్టేషన్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రైల్వే సిబ్బంది అజయ్‌కుమార్ రైల్వేటాక్‌పై మంగళవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. సుమారు 2:45 గంటల సమయంలో మండవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది రైల్వే ట్రాక్‌పై పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే రైల్వే స్టేషన్ మాస్టర్‌కు, రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బుధవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న గుడివాడ రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ముత్తారెడ్డికి టిడిపి నేతల పరామర్శ

చింతలపూడి :టిడిపి సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డిని ఉర్లగూడెం పంచాయతీ సర్పంచి యువరాజ్, ఎస్‌సి సెల్ మండలాధ్యక్షులు కనిపెడ నాగేశ్వరరావు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వారు కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, అచ్చారావు పాల్గొన్నారు.

ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, ఎ.పి.హెచ్.బి. కాలనీ, సోమ ఎన్‌క్లేవ్, హిమగిరి స్కూల్ ఎదురు వీధి, డోర్ నెం. 1-175/1లో నివాసం ఉంటున్న **కడజారపు సుమ, W/o. నిమ్మగడ్డ సాయి రవి** అనే నేను భవిష్యత్ ప్రయోజనాల కోసం నా పేరును **కడజారపు సుమ** (పాత పేరు) నుండి **నిమ్మగడ్డ సుమ** గా మార్చుకోవడం జరిగినది. కావున దీనిని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

ఇట్లు
నిమ్మగడ్డ సుమ
డోర్ నెం. 1-745/1, సోమ ఎన్‌క్లేవ్
ఎ.పి.హెచ్.బి. కాలనీ, తాడేపల్లిగూడెం

NOTICE

IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR

T.O.P.No: 1463 / 2022

Between:
Smt.Pachava Subba Rathnam and Others. ....Petitioners

And

M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's

To,
R-38: Eemani Kalyani, W/o. Eemani Sai Ram,R/o.D.No.2-190/2, Rayannapalem (Po), Kondalaraopalem, Pedavegi (Md), West Godavari Dist.

పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్‌కి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్ **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారిఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్‌ల తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన కోసూరి ఆనంద్ ఫణికిరణ్ గారు, S/o.భావనారాయణ, ఎస్.వి.ఎస్ హాస్పిటల్ వెనుక, అగ్రహారం, ఏలూరు, ఏలూరు జిల్లా అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు ఎస్.ఆర్.ఓకు చెందిన ఒరిజినల్ క్రయ దస్తావేజు **నెం.3152/1979**, ఒరిజినల్ వీలునామా నెం.**205/1991**లు ఏలూరులోని అగ్రహారంలోని మా ఇంటి వద్ద నుండి ది.**17-7-2024** తేదీనాడు ఏలూరు వన్‌టౌన్ లోని పెద్ద పోస్టాఫీస్ దగ్గరలోని జిరాక్స్ షాపుకు వెళ్తుండగా మార్గమధ్యంలో పడిపోయాయి. సదరు ఒరిజినల క్రయ దస్తావేజు, ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పి.డి.ప్రసాద్, అడ్వకేట్, నెహ్రూకాలనీ, సత్రంపాడు, ఏలూరు-534006.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 130/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల సత్యవతి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల సత్యవతి, W/o. ప్రసాదు, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల ప్రసాదు, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 243/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తొంటా పద్మజ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తొంటా పద్మజ, W/o. నాగరాజు, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 231/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
పజ్జూరి గోపాలకృష్ణ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పజ్జూరి గోపాలకృష్ణ, S/o. లక్ష్మణరావు, డోర్ నెం. 3-65, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 250/2022, I.A. 251/2022
I.A. 252/2022 in A.S. 108/2019

Between:
1) Doddi Somaraju (died)
2) Doddi Varalakshmi ...*Appellants*
AND
Gadde Venkateswara Rao and Others ...*Respondents*

R-7: Goru Venu, S/o. Veerraju, D.No. 1-4-19, Ashramam Road, Suryanarayanapuram, Bhimavaram, W.G.District. ...*7th Respondent*

పై నెంబరు పిటిషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున I.A. 250/2022, I.A,. 251/2022, I.A. 252/2022 in A.S. 108/2019 అనగా మూడు పిటీషన్లలో **ది. 02-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **బి.శ్రీనివాస్**
24-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 129/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల స్వాతి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల స్వాతి, D/o. రాజేశ్వరరావు, డోర్ నెం. 4-85, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాజేశ్వరరావు, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 4-85, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 217/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తోలేటి రంగనాధం అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తోలేటి రంగనాధం, S/o. నర్శింహమూర్తి, డోర్ నెం. 2-29, అడవిపాలెం - 534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 25-4-12, బంగారువారి చెరువు గట్టు, పాలకొల్లు - 534260, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 29-7-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:24-07-2024 ఫోన్: 08814-274628

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 35-43/General/2024-25, Dated. 24-07-2024

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Maintenance, Repairs of Street Lights, Maintenance, Repairs & Replacement of Damaged items for deep bore wells, Maintenance, Repairs & Rewindings of electrical motors, Pumps sets, Supply & Fixing of furniture, Providing Avenue Plantation & Tree Guards, Providing Painting & Electrification arrangement to Anna Canteens and Providing CC Drain at slaughter house in Municipal Corporation, Eluru"** Total No. of works is **9** with an amount of Rs. **172.59** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 25-07-2024. Last date of receipt of tenders is 29-07-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU